# ప్రైవేటీకరణను నిలిపివేయాలి

- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి
- ఆర్జీ-1 కార్యాలయం ఎదుట ధర్నా



జీఎం కార్యాలయ బైటాయింపు, ధర్నా చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 25: సింగరేణి వ్యాప్తంగా ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని టీబీజీకేస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ-1 కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడారు. తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను కాపాడుకోవడంతోపాటు కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమ, అభివృద్ధే లక్ష్యం గా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పనిచేస్తుందని స్పష్టం చేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వరంగ సంస్థల ఉనికి ప్రమాదకరంగా మారిందని, సింగరేణిలో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతున్నదని, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ వేల కోట్ల లాభాలను సంపాదించి దేశప్రగతికి దోహదపడుతుంటే.. గని కార్మికుల బతుకులు మాత్రం అసౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయని ఆవేదన చెందారు. కార్మికుల కోసం పలు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని, సంస్థ ఉనికి ప్రమాదంగా ఉన్న బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనవద్దని స్పష్టం చేశారు. సంస్థలో అమలు చేస్తున్న మెడికల్ రిఫరల్ విధానాన్ని సమీక్షించాలని, అన్ని కార్పొరేట్ దవాఖానల్లో చెల్లుబాటు అయ్యేలా హెల్త్ కార్డులు ఇవ్వాలని, రామగుండం, బెల్లంపల్లి, కొత్తగూడెం రీజియన్‌లోని కార్మిక కుటుంబాలకు తగిన రక్షిత మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బొగ్గు కొనుగోలు ద్వారా, థర్మల్, సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా చెల్లించాల్సిన బకాయి వివరాలను వెల్లడించి వెంటనే చెల్లించాలన్నారు. ధర్నాలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్, చెరుకు ప్రభాకర్‌రెడ్డి, పింగిల్ సంపత్ రెడ్డి, ఎల్ వెంకటేష్, చెల్పూరి సతీశ్, మొదుంపల్లి రాజేశం, తస్యం, బేతి చంద్రయ్య, పాషం శ్రీనివాస్‌రెడ్డి, చెలుకలపల్లి శ్రీనివాస్, రమేశ్, దేట శేషగిరి, వాసర్ల జోసఫ్, జనగామ మల్లేశ్, ఉప్పులేటి తిరుపతి, రాజు, మల్లేశ్, బొగ్గుల సాయి, అప్సర్‌పాష, సాయి చరణ్, వెంకటేశ్, దాసరి శ్రీనివాస్, రమేశ్, అబ్దుల్‌ని, వెంకట్ రెడ్డి, నరేశ్, భాస్కర్, దేవేందర్, శషాంక్, పర్లపల్లి అభిషేక్, మార్క వెంకటస్వామి ఉన్నారు.

# సభను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఏప్రిల్ 25 : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఊరు వాడా అందరూ ఉప్పెనలా తరలివచ్చి ఎల్కతుర్తి సభను జయప్రదం చేయాలన్నారు. కేసీఆర్ పద్నాలుగేండ్లు అలుపెరగని పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమం అందించిన ఘనత తొలి సీఎంగా కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక పదేళ్ల ప్రగతి స్థానం వెనక్కి పోయిందని, తెలంగాణ ప్రజలు దిగులు పడుతున్నారని మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని, కేసీఆర్ పాలనను ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, గోపు ఐల య్య యాదవ్, బొడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జనగామ కవిత సరోజని, తోట వేణు, చెలకలపల్లి శ్రీనివాస్, అచ్చవేణు, నూతి తిరుపతి, శ్రావణ్, వెంకటేశ్, జక్కుల తిరుపతి, తిమోతి, కిరణ్, రాములు, కోడి రామకృష్ణ, ఓదెలు, రామారాజు ఉన్నారు.

**చీమల దండులా తరలిరావాలి..**

ముత్తారం, ఎప్రిల్ 25; బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఓడేడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామగ్రామానా చీమలదండులా రజతోత్సవ సభకు తరలిరావాలన్నారు. గ్రామ అధ్యక్షుడు నరేడ్ల నరేశ్, సీనియర్ నాయకులు మహేందర్, ఎర్రబెల్లి పాపరావు, శేరు స్వామి, ఇందారపు లక్ష్మి, సుధాకర్‌రావు, సంపత్, రవి పాల్గొన్నారు.

## నర్సింహులపల్లిలో వడదెబ్బతో రైతు మృతి



రాజయ్య (ఫైల్)

ధర్మారం, ఏప్రిల్ 25: మండలం నర్సింహులపల్లికి చెందిన రైతు కుమ్మరికుంట రాజయ్య (69) శుక్రవారం వడదెబ్బతో మృతిచెందాడు. గ్రామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజయ్య మధ్యాహ్నం గ్రామ శివారులో కొనుగోలు కేంద్రం లో పోసిన తన వరి ధాన్యాం ఆరబెట్టేందుకు సైకిల్‌పై వెళ్లాడు. వడ్లను నేర్పిన అనంతరం ఎండలో ఇంటికి తిరుగు పయనమయ్యాడు. ఇంటికి చేరే కొద్ది దూరంలోనే దారిలోనే రాజయ్య తీవ్ర అస్వస్థతతో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం పెద్దపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు రాజయ్య అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. తన తండ్రి వడదెబ్బ లేదా ఇతర కారణం వల్ల మృతిచెంది ఉండవచ్చని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శీలం లక్ష్మణ్ వివరించారు.



ఒంటి కాలుపై నిల్చొని నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

## ఒంటి కాలుపై జేఎన్‌టీయూ అధ్యాపకుల నిరసన

రామగిరి, ఏప్రిల్ 25 : స్థానిక మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిరవధిక సమ్మెలో భాగంగా ఏడో రోజు శుక్రవారం కాంట్రాక్ట్ అధ్యాపకులు ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలిపారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు.. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న తమలాంటి కాంట్రాక్ట్ అధ్యాపకులను గతంలో రెగ్యులరైజ్ చేశారని, అదే పద్ధతిన తమను సైతం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్మారం, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గోపాల్‌రావుపేట గ్రామం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లాలని పార్టీ నాయకులు నిర్ణయించారు. శుక్రవారం 'చలో వరంగల్' పోస్టర్‌ను ఆవిష్కరించి అన్ని వీధుల్లో అతికించారు. గ్రామ అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ జనగామ అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ సంకసాని సతీష్ రెడ్డి, నాయకులు పూజారి సత్తయ్య, నస్పూర్ చంద్రయ్య, సంకసాని తిరుపతిరెడ్డి, ఏనుగు సతీశ్ రెడ్డి, నస్పూర్ రాజేందర్, లచ్చయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏయిర్‌పోర్టు కోసం అధికారుల సర్వే

పాలకుర్తి, ఏప్రిల్ 25 : మండలంలోని బసంత్‌నగర్, అంతర్గాం మండలకేంద్రంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు ఫిజిబులిటీపై ఎయిర్‌పోర్టు అథార్టీ ఆఫ్ ఇండియా బృందం, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్యతో కలిసి శుక్రవారం రెండు ప్రదేశాల్లో సర్వే చేశారు. గతంలో బసంత్‌నగర్ విమానాశ్రయం ఏర్పాటు కోసం పలు మార్లు సర్వేలు చేపట్టారు. స్థానికంగా, కొండలు, గుట్టలు, విద్యుత్‌టవర్లు అడ్డంకిగా ఉన్నాయని, విమానాశ్రయం ఏర్పాటుకు ఫిజిబిలిటీ లేదని నిర్ణయించినట్లు ఇటీవల కేంద్రప్రభుత్వ పౌరవిమానాయన శాఖ ప్రకటించింది. కాగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను అనుసరించి శుక్రవారం ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, పెద్దపల్లి రెవెన్యూశాఖ అధికారులు రెండు ప్రదేశాల్లో సర్వే చేపట్టారు. సర్వే అనంతరం ఎయిర్‌పోర్టు ఫిజిబులిటీపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

## నాగెపల్లి జీపీ రికార్డ్ పరిశీలన

రామగిరి ఏప్రిల్ 25 : నాగెపల్లి పంచాయతీలో రికార్డులను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి వీరాబుచ్చయ్య పరిశీలించారు. సింగరేణి నిర్వాసీత గ్రామమైన నాగెపల్లి జీపీకి కొన్ని ప్లాట్లు ఇచ్చింది. ఆ ప్లాట్లు జీపీ చెందాల్సిఉండగా అక్రమణకు గురియైనట్లు గ్రామానికి చెందిన వారు ఫిర్యాద్ చేయడంతో విచారణ చేసినట్లు డీపీవో తెలిపారు. డీఎల్‌పీవో సతీశ్‌కుమార్, ఉమేశ్ ఉన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

మంథని, ఏప్రిల్ 25: సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వ్యాపారస్తులకు కొంత మంది సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి, దుకాణ వివరాలు చెప్పి మున్సిపల్ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని, ట్రేడ్ లైసెన్స్ డబ్బులు చెల్లించాలని సూచిస్తున్నారని, లేని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరిస్తున్న వాటిని వ్యాపారస్తులు నమ్మవద్దన్నారు. పన్నులను నేరుగా కార్యాలయంలో చెల్లించాలని, ఫోన్ పే ద్వారా చెల్లించవద్దన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్‌ను ఎగ్గొట్టడానికే యువ వికాసం

కోల్‌సిటీ, ఏప్రిల్ 25: ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌ను పూర్తిగా ఎగ్గొట్టేందుకే రాజీవ్ యువ వికాసం పేరుతో డ్రామా ఆడుతోందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ ఆరోపించారు. దీనిపై జాతీయ ఎస్సీ కమిషన్ స్పందించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నిధుల మంజూరుకు ఎంపికైన సుమారు 1500 మంది పేర్లను ఉన్నపలంగా తొలగించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పైగా రాజీవ్ యువ వికాసం పేరుతో గందరగోళం సృష్టిస్తుందని, నియోజకవర్గంకు, కార్పొరేషన్‌కు ఎన్ని యూనిట్లు ఇస్తారో కూడా స్పష్టత ఇవ్వడం లేదన్నారు. దీంతో యువతీయువకులు దరఖాస్తు చేసుకొని మోసపోతున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు రూ.10 లక్షల వరకు పూచికత్తు లేకుండా రుణాలు అందించేవారని, దాని స్థానంలో రాజీవ్ యువ వికాసం తీసుక వచ్చి కేవలం రూ. 4 లక్షలతో బయటపడేందుకే కుట్ర జరుగుతుందని ఆరోపించారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 25: మండలంలోని సాంబయ్యపల్లి గ్రామశివారులోని గర్రెపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం శుక్రవారం లభ్యమైయిందని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందని, ఆమె ధరించిన జీన్ ప్యాంటు, ఒకదానిపై ఒకటిగా మూడు షర్టులు వేసుకొని ఉందన్నారు. మహిళ ప్యాంటు జేబులో మధ్యప్రదేశ్‌కు చెందిన లేఖన్ సింగ్ పేరుతో కలిగిన పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డెబిట్ కార్డు లభించిందని పేర్కొన్నారు. ఎవరికైనా ఆచూకి తెలిస్తే సుల్తానాబాద్ పోలీసు స్టేషన్, ఎస్ఐ సెల్ నంబర్ 8712656511కు సమాచారం అందించాలన్నారు.

## సాదాబైనామాలకు శాశ్వత పరిష్కారం

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 25 : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో సాదాబైనామాలకు శాశ్వత పరిష్కారం కానుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. భూ భారతి చట్టంపై కాల్వశ్రీరాంపూర్‌లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి హాజరై మాట్లాడారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 82 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏసీ వేణు, ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ జగదీశ్వర్‌రావు, ఎంపీడీవో పూర్ణచందర్‌రావు, ఎంపీవో ఆరిఫ్, డీటీ శంకర్, ఆర్ఐ నిహారిక, రాజేందర్, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## మేడేను పోరాట దీక్ష దినంగా జరుపాలి

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 25 : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పోరాట దీక్షా దినంగా నిర్వహిచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల జనరల్ బాడీ సమావేశం జరిపారు. అనంతరం మేడే కర పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడారు. నిత్యం కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్ర జెండానే అని కొనియాడారు. నాయకులు ఎండీ ఖాజా, చంద్రయ్య, సాగర్, రవి, శంకర్, మల్లేశం, రాములు, ముస్తఫా, సుశీల, అంజయ్య, లక్ష్మి, శారద, పరశురాములు పాల్గొన్నారు.

## జీఎంలతో సమీక్షా సమావేశం

గోదావరిఖని, ఏప్రిల్ 25 : సింగరేణి కార్పొరేట్ పర్చేజ్ జీఎం మల్లెల సుబ్బారావు శుక్రవారం స్థానిక బంగ్లోస్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో రామగుండం రీజియన్ జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కంపెనీలో కొనుగోలు విధానాలపై ఔ పరిశీలన అనే అశంపై కార్పొరేట్ జీఎం సమీక్షించారు. అనంతరం ఈ నెలలో పదవిరమణ పొందునున్న కార్పొరేట్ జీఎం సుబ్బారావును స్థానిక జీఎంలు శాలువాతో సన్మానించారు. ఆర్జీ-1 ఇన్‌చార్జి జీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జీఎంలు వెంకటరమణ, నాగేశ్వర్‌రావు, క్వాలిటీ జీఎం బైద్య, రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి, జీడీకె 11 గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ డీవి రావు ఉన్నారు.

## ఐఎన్‌టీయూసీ జిల్లా కమిటీ ఎన్నిక

జ్యోతినగర్, ఏప్రిల్ 25 : పెద్దపల్లి జిల్లా ఐఎన్టీయూసీ యూనియన్ నూతన కమిటీని యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాబర్ సలీంపాష, జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. అనంతరం నూతన కమిటీని యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాబర్ సలీంపాష ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నీరటి శంకర్, మేకల సతీశ్, ప్రధానకార్యదర్శిగా వంగల విజయ్ మోహన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా కుల్ల వెంకటేశ్వర్లు, కొల్ల కనుకయ్య, జునుతుల సమ్మిరెడ్డి, మల్లరావు కొంరయ్య, కోశాధికారిగా సంగా సురేందర్, సంయుక్త కార్యదర్శులుగా నయీంపాష, బొద్దున శ్రీనివాస్, ఎండీ జమీల్, కంది రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బానోత్ ఆనంద్, మేకల సురేశ్, జెల్లా ఆంజనేయులు, ఈదునూరి శంకర్, సెక్రటరీలుగా రవి, ఎండీ యాకుబ్, అరుకుటి రాయమల్లు, బొడ్డు సాగర్, వర్కింగ్ కమిటీ మెంబర్స్‌గా ఎస్‌కే సల్మాన్‌పాష, కొమ్ము శ్రావణ్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## కోతలు లేకుండా ధాన్యం తూకం వేయాలి : ఎమ్మెల్యే

జూలపల్లి, ఏప్రిల్ 25 : కేంద్రాల్లో కోతలు లేకుండా ధాన్యం తూకం వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. ధూళికట్ట సింగిల్ విండో, దేవి, నక్షత్ర గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో వడ్కాపూర్, కాచాపూర్, వెంకట్రావ్‌పల్లి, కీచులాటపల్లి, కుమ్మరికుంట గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మాట్లాడారు. క్వింటాల్ సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ. 500 చొప్పున బోనస్‌గా చెల్లిస్తుందని గుర్తుజేశారు. విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఏవో ప్రత్యూష, నాయకులు తోట ముత్తులింగం, దారబోయిన నరసింహంయాదవ్, కొమ్మ పోశాలు, బంటు యెల్లయ్య, బట్టు సంజీవ్, మాంకాలి తిరుపతి, కొత్త రవీందర్, మచ్చ కన్కయ్య, కే సంతోశ్, బీ శ్రీనివాస్, సీఈవోలు సురేశ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'భూ భారతి'పై రైతులకు అవగాహన

పాలకుర్తి,ఏప్రిల్ 25 : మండల రైతులకు భూ భారతి చట్టంపై శుక్రవారం పాలకుర్తి రైతువేదికలో సమావేశం జరిగింది. సమావేశానికి వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ అధికారులు పోటీపడి గ్రామాల్లో రైతులను రావాలని కోరాడంతో అధికసంఖ్యలో రైతులు సమావేశానికి హాజరయ్యారు. పాలకుర్తి రైతువేదిక ఆవరణ తక్కు విస్తీర్ణంలో ఉండడంతో సమావేశానికి వచ్చిన రైతులు స్థలం లేక ఇబ్బందులు పడ్డారు. ఎండకు టెంట్ల కింద సమావేశమందిరం బయట ఉక్కపోతలో కూర్చున్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో రామ్మోహన్‌చారి, మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌కుమార్, ఫ్యాక్స్ చైర్మన్ బయ్యపుమనోహర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డం తిరుపతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు విడుదల చేయాలి

మంథని రూరల్, ఏప్రిల్ 25: ఉపాధి హామీ కూలీల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా నాయకుడు బూడిద గణేశ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కూలీలకు బిల్లులు చెల్లించ లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీలకు బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# బల్దియా ఆఫీసులో శునకం విహారం



కార్పొరేషన్ కార్యాలయంలో తిరుగుతున్న శునకం

కోల్‌సిటీ, ఏప్రిల్ 25 : రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నాడు ఓ శునకం విహారం చేసింది. కార్యాలయంలో ఓ వైపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన జరుగుతుండగా వేలాదిగా అభ్యర్థులు పోటెత్తారు. దీంతో అధికారులు కార్యాలయం మూడువైపులా గేట్లు బిగించి ప్రజలను కట్టడి చేశారు. అంత నిర్బంధంలో కూడా ఓ శునకం మాత్రం బాజాప్తా లోపలికి వచ్చింది. కార్యాలయంలో కలియతిరిగింది. అక్కడే ఉన్న అధికారులు వింత చూస్తూ ఉండిపోగా, ప్రజలు విస్తుపోయారు. ఒకవేళ ఆ వీధి కుక్క దాడి చేస్తే బాధ్యులెవరని ప్రశ్నించారు.

## పోటీ పరీక్షలకు ప్రణాళికతో సిద్ధమవ్వాలి

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 25 : పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రణాళికతో ముందుకెళ్తే లక్ష్యం సులువుగా చేరువుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అభ్యర్థుల సౌకర్యార్థం 35 స్టడీ కుర్చీలు, ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రంథాలయంలో పాఠకులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఏమైనా ఇబ్బందు లుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రంథాలయ కార్యదర్శి కరుణ, జూనియర్ అసిస్టెంట్ గఫార్, సిబ్బంది యూనస్, స్వరూప, పాఠకులు ఉన్నారు.

## మిస్సింగ్ కేసు

జ్యోతినగర్, ఏప్రిల్ 25: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి ఎల్కలపల్లిగేట్‌కు చెందిన రపాల రఘు కనబడుట లేదని రఘు భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం మిస్సింగ్ కేసునమోదు అయింది. గురువారం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై తల్లితో బయటకు వెళ్లిన రఘు తల్లిని ఆర్ఎఫ్‌సీఎల్ లోని వెంకటేశ్వరాలయ సమీపంలోని తల్లి ఇంటివద్ద దింపి బయటకు వెళ్లిన రఘు అచూకి లభించకపోవడంతో భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

## ఉద్యమకారుల జేఏసీ ఎన్నిక

కమాన్‌పూర్, ఏప్రిల్ 25 : తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా మట్ట రాజయ్య, జనరల్ సెక్రటరీగా కళాధర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, రెడ్డి రాం రెడ్డి, కృష్ణ, ప్రసాద్ ప్రకటించారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర వైస్ చైర్మన్ బోగే పద్మకు మట్ట రాజన్న కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు కోరుకంటి పరామర్శ

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 25 : రామగుండం పట్టణంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. 1వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు షేక్ సజ్జు తల్లి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పార్టీ నాయకురాలు కొండ్రు రమాదేవి మామ మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అంతకు ముందు అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మాడిశెట్టి రవిని పరామర్శించారు. మాజీ కార్పొరేటర్లు ఎం శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, నర్సింగ్, మల్లేశ్, రామారాజు, మహేందర్ ఉన్నారు.

## యంత్రాల పని గంటలు పెంచాలి

యైటింక్లయిన్‌కాలనీ , ఏప్రిల్ 25 : బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా పని స్థలాలను పెంచడంతో పాటు యంత్రాల పని గంటలను పెంచాలని సంస్థ డైరెక్టర్ (పీపీ అండ్ పా) కే వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఓసీపీ-3లో ఏరియా జీఎం బండి వెంకటయ్యతో కలిసి సందర్శించారు. ముందుగా ప్రాజెక్టుకు చేరుకున్న ఆయన క్యాంటిన్‌ను సందర్శించి కార్మికులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని వేసవి కాలంలోనే ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎస్‌వోటూజీఎం ఎం రాముడు, ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, ప్రాజెక్టు అధికారి ఉదయ్‌హరిజన్, ప్రాజెక్టు ఇంజినీర్ రాజాజీ, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి


మంథని రూరల్, ఏప్రిల్ 25 : మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన ఆకుల రాజేశ్(32) శుక్రవారం చికిత్స పొం దుతూ మృతి చెందాడు. ఎస్ఐ రమేశ్ కథనం ప్రకారం.. గుంజపడుగు గ్రామానికి చెందిన రాజేశ్ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో కుమారుడి ఆరోగ్యం బాగలేకపోవడంతో చికిత్స కోసం అప్పులు చేశాడు. అప్పులు తీర్చేందుకు దారి లేక గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించి కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 25 : మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పుర్కరించుకుని వైద్యబృందం ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, దోమ కాటుతో మలేరియా, వివిధ వ్యాధులు వస్తాయన్నారు. వీధుల్లో దోమల నివారణ, నిర్మూలనపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. సూపర్ వైజర్స్, ఏఎన్ఎంలు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులున్నారు.

## పోషకాహార లోపంను అధిగమించాలి

రామగిరి, ఏప్రిల్ 25: చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపంను అధిగమించాలని పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్న రాణి అన్నారు. మంథని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం సెంటినరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పోషణ అభియాన్‌లో పోషణ పక్షంలో భాగంగా అంగన్‌వాడీ ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వాలు వీరి కోసం ఎన్నో పోషకాహారాలు అందిస్తుందన్నారు. డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న, స్త్రీ శిశు సంక్షేమ శాఖ డీడబ్ల్యూవో వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో పోషణ పక్వాడ్ అవగాహన జిల్లా వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ప్రతి రోజూ బలవర్ధకమైన ఆహారంను తీసుకోవాలన్నారు.




కోల్‌సిటీ: ర్యాలీ తీస్తున్న సీపీఎం పార్టీ నాయకులు



ఓదెల: నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ముస్లింలు

# ఉగ్రదాడిపై ఆగ్రహం

గోదావరిఖని/ మంథని/ సుల్తానాబాద్‌రూరల్/ కాల్వశ్రీరాంపూర్/ ఓదెల/ పాలకుర్తి/ రామగిరి/కోల్‌సిటీ , ఏప్రిల్ 25: ఉగ్రదాడిపై జిల్లావాసులు ఆగ్రహించారు. జిల్లావ్యాప్తంగా నిరసనలు తెపారు. హిందువులను కాల్చి చంపిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జీడీకే 11ఇంక్లైన్‌లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయస్ యూనియన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు జరిగిన యూనియన్ గేట్‌మీటింగ్‌లో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. గర్రెపల్లిలో తీవ్రవాది దిష్టిబొమ్మ దహనం చేశారు. మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కాల్వశ్రీరాంపూర్‌లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఉగ్రదాడని ముస్లింలు ఖండించారు. బసంత్‌నగర్ మసీద్‌లో నిరసన తెలిపారు. పొత్కపల్లిలో నల్ల బ్యాడ్జీలను ధరించి ఉగ్రదాడిని ఖండించారు. సెంటినరీకాలనీ జమా మసీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.



మంథని : మృతులకు నివాళులర్పిస్తున్న వాకర్స్



సుల్తానాబాద్ రూరల్: గర్రెపల్లిలో ర్యాలీ తీస్తున్న గ్రామస్తులు

## మేడే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ఏప్రిల్ 25: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) స్థానిక కార్యాలయంలో శుక్రవారం 139వ మేడే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ టీయూసీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌ల నిలుపుదల, పనిగంటల పెంపుదలకు వ్యతిరేఖంగా జిల్లాలో మేడే ఉత్సవాలను జరుపుకోవాలని కార్మికవర్గంను కోరారు. ఇక్కడ టీయూసీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు, తూళ్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I Rampelli Rajitha D/o Limbaiah. After Marriage My Name Was Changed Along With Surname As **JOGA LALITHA W/o. JOGA RAMU.** For All Purposes.

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189